ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ వ్యాప్తంగా 'వికసిత్ భారత్ కోసం నషా ముక్త్ యువత' ప్రచారం వేగంగా పుంజుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో తెలిపారు.

2. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం , ఉన్నత విద్య , పర్యావరణం తో సహా వివిధ రంగాలలో భారత్ , ఉజ్బెకిస్థాన్ దేశాలు 11 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి.

3. నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య 768కి పెరిగింది.

4. మహిళల టీ 20 ఆసియా కప్‌లో భాగంగా ఈరోజు యుఏఈలోని దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో భారత్, థాయిలాండ్ జట్లు తలపడతాయి.

**PM - MANN KI BAAT**

దేశ వ్యాప్తంగా 'వికసిత్ భారత్ కోసం నషా ముక్త్ యువత' ప్రచారం వేగంగా పుంజుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలియజేశారు. ఆకాశవాణి 'మన్ కీ బాత్ ' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... డ్రగ్స్ లేని యువత , మత్తు రహిత భారత్ లక్ష్యంతో సాగుతున్న ఈ ప్రచారం కేవలం ఒక కార్యక్రమంగా మాత్రమే కాకుండా, పెద్ద సంఖ్యలో ప్రజలు , ముఖ్యంగా యువత ఇందులో భాగస్వాములవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత ఆరోగ్యం, సంతోషం, ఉజ్వల భవిష్యత్తు కోసం తీసుకున్న సామూహిక సంకల్పమని పేర్కొన్నారు.

**S/B-PM ON DRUG FREE YOUTH**

మత్తు పదార్థాల వ్యసనం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా , వారి కుటుంబంతో పాటు మొత్తం సమాజాన్ని దెబ్బతీస్తుందని ప్రధాని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తూ , వ్యసనం నుండి బయటపడటానికి సహాయం చేసే వారిని అభినందించారు. మత్తు రహిత భారత్ కోసం నినాదాలను రూపొందించాలని ప్రజలను , అలాగే మత్తు రహిత జీవితం సందేశాన్ని అందించే పాటలను సృష్టించాలని యువ సంగీతకారులను కోరారు. దేశంలో అద్భుతమైన కంటెంట్ క్రియేటర్లకు కొరత లేదని , సమాజ శ్రేయస్సు కోసం వారు వివిధ భాషల్లో అవగాహనా కంటెంట్‌ను తయారు చేయాలని పిలుపునిచ్చారు.

'పీఎం స్వనిధి యోజన ' ద్వారా లక్షలాది మంది మహిళలు నూతన శక్తిని పొందుతున్నారని ప్రధాని తెలిపారు. ఈ యోజనలోని 'మహిళా సాధికారత ' కోణంపై చర్చ జరగడం లేదని అన్నారు. పీఎం స్వనిధి యోజన లబ్ధిదారులలో దాదాపు 46 శాతం మంది మహిళలే ఉన్నారని మోదీ వెల్లడించారు.

**S/B-PM ON SVANIDHI YOJNA**

**NSD**

**REV PM UZBEKISTAN**

భారత్, ఉజ్బెకిస్థాన్ తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమగ్ర స్థాయికి పెంచుతున్నట్లు ప్రకటించాయి. భారత్‌కు దీర్ఘకాలికంగా యురేనియం సరఫరా చేయడానికి , అలాగే అరుదైన ఖనిజాల తవ్వకాలకు సంబంధించిన ప్రాంతాలపై చర్చలు జరిపేందుకు ఉజ్బెకిస్థాన్ అంగీకరించింది. గనులు, ఆయుర్వేదం, పర్యాటకం, ఆర్థిక, ద్రవ్య వ్యవహారాల చర్చలు , సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం, ఉన్నత విద్య, పర్యావరణంతో సహా వివిధ రంగాలలో ఇరు దేశాలు 11 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో , ప్రస్తుత వ్యాపారాన్ని 5 రెట్లు పెంచి 2030 నాటికి 5 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా నిర్ణయించారు. సంయుక్త ప్రకటన విడుదల సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ ... ఉగ్రవాదం,

తీవ్రవాదం, వేర్పాటువాదం పట్ల ఇరు దేశాలు 'జీరో టాలరెన్స్' విధానాన్ని కలిగి ఉన్నాయని అన్నారు.

PM---STRATEGIC-PARTNERSHIP

**NSD**

## PM-KYRGYZSTAN WITH V/C

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరికొద్ది సేపట్లో కిర్గిజిస్తాన్ రాజధాని బిష్కెక్ చేరుకుంటారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన బిష్కెక్‌లో జరిగే 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ సదస్సు SCO ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని సూచిస్తుంది. 2017 నుండి భారత్ ఇందులో పూర్తిస్థాయి సభ్యదేశంగా కొనసాగుతోంది. భారత్ ప్రాధాన్యతలైన భద్రత, అనుసంధానత, అవకాశాలపై దృష్టి సారిస్తారు. ఈ పర్యటనలో భాగంగా SCO భాగస్వామ్య దేశాల నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. అలాగే, మధ్య ఆసియా సంస్కృతికి ప్రతీకగా జరిగే 6వ 'వరల్డ్ నోమాడ్ గేమ్స్' ప్రారంభోత్సవంలో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు.

NSD

## PRESIDENT-NIFT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు న్యూఢిల్లీలో జరిగే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ సంయుక్త స్నాతకోత్సవానికి హాజరవుతారు. దేశవ్యాప్తంగా ఉన్న 18 నిఫ్ట్ క్యాంపస్‌లకు చెందిన గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ముర్ము డిగ్రీ పట్టాలను అందజేస్తారు.

**NSD**

## VP-KERALAM VISIT

జర్నలిజంలో అత్యంత ముఖ్యమైన నైతిక విలువ - విశ్వసనీయత అని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పేర్కొన్నారు. కేరళలోని అలప్పుజలో 'కేరళ కౌముది ' దినపత్రిక 115వ వార్షికోత్సవ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఒక శతాబ్దానికి పైగా నైతిక విలువలను వీడకుండా పత్రికారంగంలో సేవలు అందిస్తున్నందుకు కేరళ కౌముది యాజమాన్యాన్ని

అభినందించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ , మంత్రి రోజీ ఎమ్. జాన్, తదితరులు పాల్గొన్నారు.

**NSD**

## EVE. OVERALL NEPAL FLOOD

మధ్య నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని నింపాయి. ఇప్పటి వరకు 768 మంది మృతి చెందగా , 2 వేల 500 మందికి పైగా గల్లంతయ్యారు. 8 వేల 186 మందిని సహాయక సిబ్బంది రక్షించారు. భోటే కోశి నది ప్రవాహం పెరగడంతో పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు హెచ్చరించారు. ఈ ప్రమాదంలో చిక్కుకున్న 108 మంది భారతీయులను రక్షించగా, మరో 275 మంది గల్లంతైనట్లు తెలుస్తోంది. చైనా నుండి వచ్చిన 900 మంది భారతీయులు సురక్షితంగా ఉన్నారని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. భారత్ ఇప్పటికే 4 విమానాల్లో 68 టన్నుల అత్యవసర సహాయక సామగ్రి , నిత్యావసరాలను ఖాట్మండుకు పంపింది. నేపాల్-టిబెట్ సరిహద్దులో హిమపాతం వల్ల వచ్చిన వరదలు పట్టణాలను , జలవిద్యుత్ కేంద్రాలను తుడిచిపెట్టాయి. నేపాల్ , చైనా అధికారులతో కలిసి భారత్ రక్షణ చర్యలను వేగవంతం చేస్తోంది.

**NSD**

## JITENDRA-AFHQ

కేంద్ర కార్మిక, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు ఆర్మ్‌డ్ ఫోర్సెస్ హెడ్‌క్వార్టర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల వివిధ డిమాండ్లు , సర్వీస్ సంబంధిత అంశాలపై చర్చించారు. ఉద్యోగ పురోగతి, ప్రమోషన్లు, నిలిచిపోయిన సర్వీస్ వ్యవహారాలపై ప్రతినిధి బృందం మంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పించింది. వారి డిమాండ్లను సంబంధిత శాఖలతో సంప్రదించి లోతుగా పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

NSD

## WOMEN'S CRICKET

మహిళల టీ 20 ఆసియా కప్‌లో భాగంగా ఈరోజు యుఏఈలోని దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో భారత్ , థాయిలాండ్ జట్లు తలపడ తాయి. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. 2024 ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంక చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలోని భారత జట్టు , ఈసారి ఎలాగైనా ట్రోఫీని గెలవాలని పట్టుదలతో ఉంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటుండగా, వాటిని రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్-ఎ లో భారత్ , పాకిస్తాన్, హాంకాంగ్, థాయిలాండ్ జట్లు ఉన్నాయి. శ్రీలంక , బంగ్లాదేశ్, యుఏఈ, ఇండోనేషియా జట్లు గ్రూప్-బి లో ఉన్నాయి.

**NSD**

**IMD**

ఈరోజు ఒడిశా రాష్ట్రం లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రేపటి వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పు ఉత్తర ప్రదేశ్ , బీహార్, తూర్పు మధ్యప్రదేశ్ , జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ , ఈశాన్య భారత ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**NSD**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi has said that the 'Nasha-mukt Yuva for Viksit Bharat' campaign is gaining momentum rapidly across the country. Sharing his thoughts in the Mann Ki Baat programme on Akashvani this morning, Mr Modi expressed happiness that the campaign with the goal for drug-free youth and a drug-free India is not merely a formality as many people, especially the youth are joining it in large numbers. He said, this is a collective resolve for the health, happiness, and bright future of India's youth.

**[S/B-PM ON DRUG FREE YOUTH - 27 SECS]**

The Prime Minister said, drug addiction does not just engulf a single individual but the entire family and society bear the consequences. He commended those who raise awareness against drugs and step forward to help individuals struggling with addiction. Mr Modi asked people to come up with a powerful slogan for a drug-free India and young musicians to create songs that convey the message of a drug-free life. He said, the

country has no shortage of excellent content creators. Mr Modi urged them to create content in various languages to help society in this endeavour. He said, they can use their creativity as a medium for social change.

The Prime Minister said, lakhs of women are gaining new strength through the 'PM SVANidhi Yojana'. He said, this aspect of 'women empowerment' is not discussed as much as it should be. Mr Modi said, Women account for approximately 46 percent of the beneficiaries of the 'PM SVANidhi Yojana'.

**[S/B-PM ON SVANIDHI YOJNA -39 SECS]**

**SINGHAL::MEENU EP-II 30.08.2026**
**REV PM UZBEKISTAN**

India and Uzbekistan today announced to elevate their mutual Strategic Partnership to Comprehensive Strategic Partnership level. The Central Asian country also agreed to establish a framework for long-term supply of uranium to India and discuss the sites of the mining for rare earth minerals.

Both countries today signed eleven Memorandums of Understanding in various sectors including Mining, Ayurveda, Tourism, Economic and financial dialogue, Comprehensive and strategic partnership, Higher education and environment.

Our correspondent reports that during the bilateral talks between prime minister Narendra Modi and president of Uzbekistan Shavkat Mirziyoyev both countries agreed to set a target of 5 billion dollars of bilateral trade by 2030 which is 5 times of current trade.

Important decisions were taken for bilateral trade in the areas of trade and investment, infrastructure, critical minerals, mining, defence and security, innovation, agriculture, pharmaceuticals, health, information technology, digital public infrastructure including UPI and education, among others. Many steps were discussed in favor of the youth of the country who go there for study and cultural exchange programs. One hundred Lal Bahadur shashtri scholarships for Hindi were announced along with Sanskrit chair in Tashkent university oriental studies.

India decided to grant of one million dollars for afforestation in the Aral Sea region

An important commercial agreement was done to enable UPI Apps of India to scan national QR - UZQR for making merchant payments in Uzbekistan.

Declaring the joint statment announcement Prime Minister Narendra Modi said that both countries have zero tolerance against terrorism extremism and separatism**.**

**SB- PM (terrorism @ 5.30)**

He said that the cooperation will not be restricted to the capitals but will extend to city and state level partnership.

**SB- PM (4.30-5.00)**

Prime Minister Modi said that both countries will work for cooperation in the field of sports and promotion of Hindi.

**SB- PM (Scholarship to promote Hindi- 6.35, Sports Chess- 7.00, Samarkand Chess olympics 7.20)**

A Letter of Intent for the restoration and conservation of the Buddhist sites of Fayaz Tepa and Kara Tepa in Uzbekistan was also agreed upon.

**<>SUSHIL CHANDRA TIWARI / TASHKENT /MAIL/1753HRS.**

**SINGHAL::MEENU EP-II 30.08.2026**
**PM-KYRGYZSTAN WITH V/C**

**(PM's scheduled arrival time at Bishkek is 8.15 pm (IST) today. Please confirm the arrival before broadcasting the story)**

Prime Minister Narendra Modi has arrived in Bishkek, the capital of Kyrgyzstan, a short while ago. During his two-day visit to Bishkek, the Prime Minister will hold bilateral meetings with leaders of SCO member countries. He will also attend the 26th Summit of the Shanghai Cooperation Organisation, SCO, on the first of September.

**(V/C- Vikalp Shukla)**

***Prime Minister Narendra Modi will participate in the 26th Shanghai Cooperation Organisation Summit in Bishkek. The Summit marks the 25th anniversary of the Shanghai Cooperation Organisation. India has been a full member of SCO since 2017. Prime Minister will address the Summit where he will highlight India's priorities of Security, Connectivity and Opportunity at the forum. Prime Minister will also hold bilateral meetings with SCO leaders on the sidelines of the Summit. During his visit, Prime minister will also attend the Opening Ceremony of the 6th World***

***Nomad Games, a celebration of the rich cultural heritage of Central Asia. Vikalp Shukla, Akashvani News, Bishkek***

**<>Vikalp Shukla, Bishkek,MAIL,1737HRS.**

**SINGHAL EP-II 30.08.2026**

**PRESIDENT-NIFT**

President Droupadi Murmu will attend National Institute of Fashion Technology -NIFT Combined Convocation tomorrow in New Delhi. Graduating students from 18 NIFT campuses across the country will come together to celebrate the conferment of their degrees and mark the culmination of their academic journey at the Institute.

**<><>ANI/HLS/1630 HRS.**

**SANT:: KAMINI DP-I 30.08.2026**

**VP-KERALAM VISIT**

Vice President C. P. Radhakrishnan has said that credibility is the main ethical value of journalism. He was inaugurating the 115th anniversary celebrations of Kerala Kaumudi newspaper at Alappuzha in Keralam. The Vice President also congratulated Kerala Kaumudi for serving in the field of journalism for over a century without abandoning ethics. Governor Rajendra Vishwanath Arlekar, Minister Roji M. John and others were present at the event. The Vice President, who arrived in Kochi this morning for a two day visit, was received by the Governor. The Vice President will inaugurate the Aranmula Boat Race in the afternoon. He will also flag off the grand concluding parade of the Onam Tourism Week celebrations in Thiruvananthapuram.

**<><><> Smithy M Palluruthy/Thiruvananthapuram/MAIL/1245 HRS**

**SWATI EP-II 30.28.26**

**EVE. OVERALL NEPAL FLOOD**

The death toll from flash floods in central Nepal has risen to **768** today, with more bodies being recovered. **More than 2,500 people** are still missing following the disaster. Bodies have been recovered from all eight affected districts as rescuers race against time to search for those missing and rescue those stranded on the fifth day since the disaster.

The National Disaster Risk Reduction and Management Authority (NDRRMA) of Nepal said, rescuers have so far evacuated 8,186 people from the affected districts, including 227 foreigners.

The Nepal government has issued fresh alert for flood in Bhote Koshi River and urged residents living along the river to remain cautious. NDRRMA has reported an increased flood flow in the river. Rasuwa District Administration has advised people in areas near the Bhote Koshi River in Rasuwa, Nuwakot and Dhading districts to exercise caution.

External Affairs Ministry spokesperson Randhir Jaiswal said that 108 Indian nationals have been rescued so far in Nepal following flash flood tragedy. In a social media post, Mr Jaiswal said that the contact was re-established with around 50 Indian nationals who were earlier untraceable. The External Affairs Ministry said that 275 Indian nationals are reportedly missing and around 128 people of Indian origin, holding other nationalities also remain missing. As per local government source, 598 Indian nationals crossed into Nepal from China in the last two days. Meanwhile 900 Indian nationals who are yet to depart from China are safe and Indian Embassy in Beijing is in touch with them directly or through the local government. The Ministry added that Government of India has been working in close coordination with the Nepali and Chinese authorities for the early rescue and relief efforts of those affected by the floods.

<><><>**VIKAS/PTI/CB/1625**

**SWATI EP-I 30/08/2026**

**JITENDRA-AFHQ**

Union Minister for State for Personnel, Public Grievances and Pensions Dr. Jitendra Singh today held an interaction with a delegation of the Armed Forces Head Quarters Association, during which various demands and service-related concerns of employees were discussed. The delegation submitted a memorandum to the Minister on issues concerning career progression, promotions and pending service-related matters. The Minister assured the delegation that their demands would be thoroughly examined in consultation with the relevant stakeholder departments. Dr. Singh emphasized that a structured and continuous engagement with employee representatives enables the administration to better understand service-related concerns and work towards their appropriate resolution. He reiterated the importance of an open and responsive approach in dealing

with employee representations and assured that the concerns raised by the Association would receive due consideration.
**<><><>ANAND/1621**

**SWATI EP-II 30.08.2026**
**WOMEN'S CRICKET**

In Women's Cricket, India will take on Thailand in the Twenty -20 Asia Cup at Dubai International Stadium in UAE today. The match will begin at 8:30 PM Indian Standard Time. India finished as runner-up in the 2024 edition of the tournament after losing the final to Sri Lanka. Harmanpreet Kaur-led Indian team will therefore be looking to end a four-year wait for the trophy. The Women in Blue have won three titles, in 2012, 2016 and 2022. Thailand is coming into this game after beating Hong Kong by six runs in the tournament opener on Friday.

A total of eight teams have been divided into two groups of four. India and Pakistan are both in Group A alongside Hong Kong and Thailand. Sri Lanka, Bangladesh, UAE and Indonesia are placed in Group B. **<><><>NET/HLS/1617 HRS.**

**SANT DP-I 30.08.2026**

**DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red alert for very heavy rainfall to extremely heavy rainfall over Odisha today. Heavy rainfall is also expected over Himachal Pradesh, Uttarakhand, Eastern Uttar Pradesh, Bihar, Eastern Madhya Pradesh, Jharkhand, West Bengal, and parts of North East region till tomorrow. The weather agency said that thunderstorms and lightning conditions will continue over Jammu-Kashmir, Western Madhya Pradesh and Andaman and Nicobar Islands till tomorrow.

**<><>SAMARTH/ANUPAM/1241 HRS**